
అడల్ట్స్ ఓన్లీ కథ A

# మలిరేయి

**శారదా ప్రసాద్**

శ్రీదేవి, రాజేంద్రలకు నిన్న రాత్రే శోభనం జరిగింది. ఈరోజు పగలంతా యిద్దరూ మగతగా మధురమయిన మత్తులో మునిగి పోతూ, కళ్లు మూసుకుని, కళ్లు తెరిచి కూడా కమ్మని కలల్లో తేలి పోతూ గడిపారు. నిన్న రాత్రి యిద్దరూ కలిసి గడిపిన ప్రతీ క్షణం గుప్పిళ్లతో పంచదార తిన్న అనుభూతి మిగిల్చింది ఆ యిద్దరికీ.



ఆకాశంలో మండి మండి పడమరకు జారుకున్నాడు సూర్యుడు. కొత్తజంటల మనసుల్లో కోరికలు గిలకొట్టే జాబిల్లి ముసిముసి నవ్వులు నవ్వుతూ చుక్కల మధ్యకొచ్చి నుంచున్నాడు.

రాత్రి పది దాటింది. శ్రీదేవి గుర్తొస్తున్నకొద్దీ నరాలు జివ్వున లాగుతున్నాయి రాజేంద్రకు. దగ్గర ఆమె లేక విరహంలో క్షణాలే గంటల్లా గడుస్తున్నాయి. ఆ గంటల్ని క్షణాలుగా మార్చేసే శ్రీదేవి అప్పుడే తలుపుతోసుకుని గదిలోకొచ్చింది. మెరుస్తున్న కళ్లతో ఎదురెళ్లి శ్రీదేవి చెయ్యి అందుకున్నాడు రాజేంద్ర.

శ్రీదేవికున్న సిగ్గులో సగానికి పైగా సిగ్గును తన వాటాగా పంచుకుని దోచుకుపోయింది నిన్నటి తొలిరేయి. అందుకే సిగ్గుభారం తగ్గిన శ్రీదేవి కళ్లు రాజేంద్రను నవ్వుతూ పలకరించాయి ఈ మలిరేయి.

పెద్దల యిష్టప్రకారం, సాంప్రదాయబద్ధంగా జరిగింది వాళ్ల మొదటి రాత్రి. కానీ, తమ కోరిక ఈ రాత్రికి తీరాలని పట్టుబట్టారు శ్రీదేవి, రాజేంద్ర. ఆ యిద్దరి సరదామేరకు పట్టుపావడా, ఓణీ కట్టుకుని గదిలోకొచ్చింది శ్రీదేవి. పట్టులంగా గరగర లాడించుకుంటూ రాజేంద్రతో నడచివచ్చి మంచం మీద కూర్చుంది. పావడా, ఓణీలో శ్రీదేవి అందాన్ని చూసి ముగ్ధుడైపోయాడు రాజేంద్ర.

సరిగ్గా నాలుగు సంవత్సరాల క్రితం తమ పక్కయింట్లో అద్దెకు దిగిన మొదటిరోజు శ్రీదేవిని నీలి రంగు ఓణీ, తెల్లటి పావడాలో చూశాడు రాజేంద్ర. గుండ్రటి ముఖం, కొనదేలిన చిన్న గడ్డం, కోటేరు ముక్కు, పుష్టిగా ఆరోగ్యంతో తెల్లగా మెరిసిపోతున్న శ్రీదేవిని చూస్తూనే ఆమె ఆకర్షణలో పడిపోయాడతను. ఆరోజు పుట్టిన వలపులత ముహూర్తబలం కొద్దీ పెరిగి, చిగురాకులు తొడిగి, అనురాగ పుష్పాలు పూచి, చివరికి యిద్దరినీ వివాహబంధంతో ఒకటి చేసింది.

తనను యిన్ని సంవత్సరాలుగా రెచ్చగొట్టిన శ్రీదేవి అందాల్ని అదే లంగా, ఓణీలో శోభనం గదిలో తనివి తీరా తాకాలని కలలుగన్నాడు రాజేంద్ర. అందుకే ఆ రాత్రికి పావడా, ఓణీ కట్టుకురమ్మన్న అతని అర్థింపునకు ఆమె మన్నింపు దక్కింది.

ఒకరి కౌగిట్లో ఒకరు ఒదిగిన కొద్ది నిమిషాలు మౌనంగా గడిచాయి.

★ ★ ★

మంచం మధ్యన మోకాళ్ల చుట్టూ చేతులు చుట్టుకుని, తన్మయంగా కళ్లు మూసుకుని, అతని గుండెల మీద వీపు వాల్చి కూర్చుంది శ్రీదేవి. ఆమె భుజం మీద రెండు చేతులూ ఆన్చి, ఆమె చెవికున్న బుట్టల జూకాలను కుడిచేతి చూపుడు వేలితో కదుపుతున్నాడు రాజేంద్ర.

''ఊఁ..చెప్పండి కబుర్లు'' అందామె.

''ప్చ్! పాపం!! చాలా కష్టపడుంటాడాయన'' శ్రీదేవి చెంపని, మెడని నిమురుతూ అన్నాడు రాజేంద్ర.

''ఎవరూ?''

''అదే, ఆ మూడు తలల బ్రహ్మయ్య''

''ఎందుకట?'' ఆశ్చర్యంగా కళ్లు తెరుస్తూ అడిగింది శ్రీదేవి.

''ఎందుకేమిటి? ఎంత కష్టం అది?''

''ఏమిటది?''

''ప్రతి పౌర్ణమినాటి రాత్రి

చెట్ల ఆకులమీద కురిసే పచ్చటి వెన్నెలను ఎన్నో పున్నమి రాత్రులు కష్టపడి దోసిళ్లతో ఓపిగ్గా పోగుచేసి, చేసి, కల్తీలేవీ కలపని ఆ 'వెన్నెల' ముద్దలతో నిన్ను తయారుచేశాడు చూడూ... ఆ కష్టం ఎంత కష్టమో'' చిలిపిగా నవ్వుతూ అన్నాడు రాజేంద్ర.

అందంగా సిగ్గుపడింది శ్రీదేవి, జడను ముందుకు లాక్కుంటూ. వాగుడుకాయ రాజేంద్రకు ఆ జడను చూస్తూనే కబుర్లు తన్నుకొచ్చాయి.

''యిదుగో, ఈ జడ నాకొక విలన్'' అన్నాడు చూపుడు వేలికి సుతారంగా చుట్టుకుంటూ.

## వ్యత్యాసం

సినీతారలు తమ వ్యక్తిగత జీవితానికి, వృత్తిగత జీవితానికి తేడా ఉండాలని కోరుకుంటారు. అందుకే సినిమాల్లో నటించడం అయిపోయాక 'ఫ్రెండ్స్'తో హాయిగా షికారుకెళ్లిపోతారు. ఊర్మిళా మతోండ్కర్ కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేస్తోంది. 'నా దృష్టిలో వ్యక్తిగత జీవితం, వృత్తి రెండూ నాణానికి రెండు వైపుల వంటివి. రెండింటినీ కలిపి చూస్తే ఒక రూపం కన్పిస్తుంది. సినిమా అనేది నా జీవితంలో ప్రధాన భాగం. ఎందుకంటే మా ఫ్యామిలీ సినిమాకి సంబంధించినది కాదు. నా టాలెంట్‌తో నేనీస్థాయికి వచ్చాను. కాబట్టి నా జీవితం సినిమాలకే అంకితం' అంటోంది.



''అదెలా?'' నవ్వుతూ అడిగింది శ్రీదేవి.

''ఎలానా?... నువ్వు నడుస్తున్నప్పుడు నీ వెనక జేరి యిది చేసే అల్లరి నీకు తెలుసా? నాకు చూపించి మరీ చెపుతున్నట్టు నాట్యం చేస్తూ ఈ జడకొసలు. ఆ హాయి నాకు దక్కలేదే అని బాధగా వుంటుంది'' మూతి ముడుస్తూ అన్నాడు రాజేంద్ర.

''అయ్యో పాపం!'' నవ్వుతూ జాలిపడింది శ్రీదేవి. జడ అతని చేతుల్లోంచి లాక్కుని లేస్తూ.

''కాఫీ పోసివ్వమంటారా? తాగుతారా?'' ఫ్లాస్కు తీస్తూ అడిగింది శ్రీదేవి.

''ఓ యస్. యివ్వు'' అని, ఏదో గుర్తొచ్చినట్లు అతనే మళ్లీ అన్నాడు.

''ఔనూ. భర్త ఆఫీసు నుండి రాగానే భార్య అందించే అరకప్పు కాఫీలో ఏం వుంటుందో తెలుసా?''

''ఊహూ'' అడ్డంగా తలూపింది శ్రీదేవి, అతనికి కాఫీ కప్పు అందిస్తూ.

''చెపుతాను విను..సేద తీర్చాలనే తడబాటు. ముద్దుముచ్చట్ల మురిపాలనందించే తత్తరపాటు! అనురాగాల తియ్యదనం పంచుకుందామనే తొందరపాటు!'' అంతా చెప్పేసి ఎలా వుందన్నట్టు కళ్లెగరేశాడు రాజేంద్ర.

''అబ్బా! అంతుందా యింత చిన్న కాఫీ కప్పులో!'' ఆశ్చర్యపడింది శ్రీదేవి. కబుర్లు, కౌగిలింతలతో తనివితీరేలా గడుస్తున్నాయి నిమిషాలు.

నిమిషం తరువాత తన రెండు చేతులూ వెనక్కి జరిపి ఆమె నడుమును పట్టుకున్నాడతను. చేతివేళ్లను ఆమె నడుముకున్న సన్నటి నొక్కులో యిరికించాడు. వెచ్చటి నడుం మీద అరచేతులతో నొక్కుతూ అక్కడి మెత్తదనాన్ని అంచనా వేస్తున్నాడు. రెండు క్షణాలు ఆ హాయిని అనుభవించిన అతని చేతులు ఆమె నడుము కైవారాన్ని కొలిచేందుకా అన్నట్టు ఆ మెత్తదనాన్ని నిమురుతూనే ఒకేసారి బయలుదేరి, ఎదురెదురు దిశల్లో ముందుకు కదిలాయి. ఆ రెండు చేతులూ ఆమె పొట్టమీదకు వచ్చి, నాభికి అటొకటి యిటొకటి చేరి ఆగిపోయాయి. మరచిపోయిందేదో వెదికి తెచ్చుకోవడానికా అన్నట్టు, బయలుదేరిన చోటుకే తిరుగు ప్రయాణం కట్టి, నడుం మీది నొక్కుల దగ్గరకు తిరిగి చేరుకున్నాయి. మరో రెండు క్షణాల అనంతరం పొట్ట మీది స్థావరానికి వచ్చి చేరాయి. ఆ అరచేతుల మధ్య సుతారంగా నలుగుతున్న ఆమె నడుములో పుట్టిన తియ్యటి కంపనాలు గుండెల్లోకి ఎగదన్ని, కనురెప్పల్లో మత్తు కమ్ముకొచ్చిందామెకు. ఆ తియ్యదనాన్ని తట్టుకోలేక తన రెండు చేతులతో అతని చేతులు పట్టుకుని ఆపేసి మంచం దిగి దూరంగా జరిగింది శ్రీదేవి.

కోరిక రెట్టింపయింది రాజేంద్రకు. మంచం దిగి శ్రీదేవికి దగ్గరగా నడిచాడు. అటు తిరిగి నుంచుంది శ్రీదేవి. ఆమె మంచం దిగిన విసురుకి క్రిందకి జారిపోతూ భుజం చివరను దీనంగా పట్టుకు వేలాడుతోంది ఆమె ఓణీ. మొదటిరోజున శ్రీదేవిని చూసిన రాజేంద్రకు కలిగిన కోరిక...తనూ ఓణీలా ఆమెను చుట్టుకుపోవాలని, ఆ కలలు పండిన క్షణాన్ని వృధా కానివ్వకూడదనుకున్నాడు రాజేంద్ర. సున్నితంగా శ్రీదేవిని తనవేపు తిప్పుకున్నాడు.

అతని ఆరాటాన్ని చూసి జాలిపడుతూ, అయిష్టంగానే ఆమె భుజాన్ని అంగుళం అంగుళం చొప్పున వదిలిపెడుతూ నేలమీదకి జారింది ఆ తెల్లటి సిల్కు ఓణీ. పావడా కరిచిపట్టుకున్న ఓణీ కొసను రాజేంద్ర తన రెండు వేళ్లతో విడిపించగానే భారంగా నిట్టూరుస్తూ శ్రీదేవి పాదాలమీదపడి బాధగా చుట్టుకుపోయింది. అంతసేపూ శ్రీదేవి ఎద సామ్రాజ్యాన్ని ఏలిన ఓణిరాణి. ఒక్క అడుగు వెనక్కి వేసి, రమ్మన్నట్టుగా చేతులు చాపాడు రాజేంద్ర. ఆమెకంటే అతను ఆరంగుళాల పొడవుంటాడు. అందుకే కాలి బొటనవ్రేళ్లు నేలకు నొక్కిపెడుతూ పైకి లేచి అతని మెడ చుట్టూ రెండు చేతులూ పెనవేసింది శ్రీదేవి. మత్తుగా వాల్చిన అరమోడ్పు కళ్లతో రాజేంద్రను చూస్తూ తన మెత్తటి పెదాలను అతని వెచ్చటి పెదాలకందిస్తూ తల ముందుకు వంచిందామె.

ఆ మలిరేయిలో ఆ యిద్దరూ కలిసి అడుగుపెట్టిన 'వాళ్ల స్వర్గంలో' వూహించలేని ఆనందాలు యిద్దరూ కలిసి అనుభవించి, అలసి సొలసి సొమ్మసిల్లిపోయారు శ్రీదేవి రాజేంద్రలు, మరునాడు తొలికోడి కూసేవేళకు. పంచదార తీపి అన్న తొలిరేయి అనుభవాన్ని మర్చిపోకముందే మలిరేయి ముగిసిన వేళకు పంచదారలో తేనె కలుపుకుని తిన్నంత తియ్యటి అనుభూతి కలిగింది శ్రీదేవి, రాజేంద్రలకు.

☆